అట్టహాసంగా బ్రహ్మోత్సవాలు

- పెద్దఎత్తున పరమేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు
- భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు

ఆత్మకూరు, మార్చి 11: ఆత్మకూరు చెరువులోని పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శివరాత్రి పర్వదినం తరువాత వచ్చే అమావాస్య మర్నాటి నుంచి ఆరంభమయ్యే ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో దాసంగాలు సమర్పించి, మొక్కలు చెల్లించి, పూజారి కరి బసయ్య నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మున్సిపాలిటీ పాలక ప్రతినిధులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పల్లకీసేవ నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రియాదవ్ దంపతులు, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భారీ ఊరేగింపుతో పల్లకీసేవ చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా సాగిన పల్లకీసేవలో భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం చెరువులోని పరమేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారిని తేరు మైదానానికి తీసుకొచ్చారు. భక్తుల కోలాహలం నడుమ స్వామివారు రథంపై ఆసీనులయ్యారు. అనంతరం ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి సవారి (రథోత్సవం) నిర్వహించారు. మంగళవారం రెండో సవారి నిర్వహించనున్నట్లు పూజారి కరి బసయ్య తెలిపారు.

పంచాక్షరితో పులకించిన రాజోళి

రాజోళి, మార్చి 11: పంచాక్షరి మంత్రంతో రాజోళి మార్మోగింది. భక్తుల హర్షధ్వానాలు, శివనామస్మరణ, పటాకుల పేలుళ్లు, ఆకాశనంటిన సంబురాలతో సోమవారం భ్రమరాంబ అడివేశ్వర స్వామి రథోత్సవం కనులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవాన్ని పురస్కరించుకొని రంగురంగుల పూలతో, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన రథానికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అడివేశ్వర చల్లగా చూడమంటూ, తమ పిల్లాపాపలతో స్వామి వారిని దర్శించుకొని తరించారు. రాత్రి 7:30గంటల సమయంలో రథోత్సవానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. రథానికి ప్రదక్షిణల అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపైకి చేర్చి వేలాదిగా తరలివచ్చిన భక్తులు రథాన్ని లాగగా.. జాతర ప్రారంభమైంది. ఆలయ ప్రాంగణం నుంచి ప్రజల హర్షధ్వనుల మధ్యలో రథం ఊరేగింపు కనుల పండుగా జరిగింది.


విద్యుద్దీపాలతో మిరుమిట్లు గొలుపుతున్నప రమేశ్వరస్వామి ఆలయం

వేలాదిగా తరలివచ్చిన భక్తులు

రాజోళిలో కొలువైన భ్రమరాంబ అడివేశ్వర స్వామి జాతర సందర్భంగా తెలంగాణలోని ఆయా ప్రాంతాల ప్రజలతోపాటు కర్ణాటక, ఏపీలోని రాయిచూర్, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, గట్టు, మాచర్ల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి రథోత్సవాన్ని తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా రైతులకు అవసరమయ్యే పరికరాలు, పిల్లల ఆటబొమ్మలు, వంట, ఇంటి సామగ్రి వ్యాపారం చేసుకునే వారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి తమ టెంట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. జాతరలు సాంప్రదాయాలకు ప్రతీకని, వాటిని కాపాడుకుంటూ, వేడుకలుగా నిర్వహించుకోవడమనే సంస్కృతిని ముందుతరాలకు కూడా అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

రాజోళిలో రథోత్సవానికి అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

అడివేశ్వరస్వామినిర థంపైకిఊ రేగిస్తున్నఅర్చకులు

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా
- ఆర్‌సీఎల్‌విజే తలకుబహు మతుల ప్రదానం

విజేతలకుబ హుమతులుప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

రాజోళి, మార్చి 11: గ్రామీణ యువత క్రీడల్లో రాణిస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని యువత ఏర్పాటు చేసిన రాజోళి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఇటీవల నిర్వహించారు. ఫైనల్‌కు చేరిన టీంలకు సోమవారం పోటీలు నిర్వహించగా మొదటి స్థానంలో డీఎంఎస్ డెడ్లి నిలువగా వారికి రూ.25వేలు, రెండో స్థానంలో లలిత లైన్స్ నిలువగా.. రూ.20వేలు, మూడో స్థానంలో బుల్స్ బులెట్ టీం నిలువగా రూ. 10వేల నగదును అందిస్తూ విన్నర్లకు ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో యువతకు దేహదారుఢ్యం, స్నేహభావం పెంపొందుతాయని సూచించారు. కార్యక్రమంలో అభిషేక్‌రెడ్డి, రాజ్‌కిరణ్ రెడ్డి, ఎంపీటీసీ షాషావలి, మాజీ సర్పంచ్ గంగ్గిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సత్తార్, రషీద్, గౌరోజి, మల్దకల్, సోమశేఖర్‌రెడ్డి, భాస్కర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్నజెడ్పీవైస్‌చైర్మన్‌వా మన్‌గౌడ్

కొత్తకోట, మార్చి 11: పట్టణంలోని రాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో ఆర్‌బీఐ సహకారంతో ఎస్ఐఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలని, పొదుపు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకుల నుంచి అవసరానికి మించి అప్పులు తీసుకోవద్దన్నారు.

కార్యక్రమంలో ఏఎన్ పవర్, కురుమయ్య, మస్తాన్‌వలీ, శశికళారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మన పార్లమెంట్ వ్యవస్థ ప్రపంచంలోనే గొప్పది

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నఅద నపుకలె క్టర్‌వెం కటేశ్వర్లు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల, మార్చి 11: ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్– మాక్ పార్లమెంట్ అనే అంశంపై భారత ప్రభుత్వ యువజన సర్వీస్, క్రీడల శాఖ నెహ్రూ యువత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పార్లమెంట్ విశిష్టతను, హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు కలందర్‌బాషా, శ్రీపతినాయుడు, నెహ్రూ యువ కేంద్రం అధికారి కోటానాయక్, అనిల్, రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మామిడి' రైతులను ఆదుకోవాలి

మామిడి తోటనుప రిశీలిస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

వనపర్తి టౌన్, మార్చి 11: రాష్ట్రవ్యాప్తంగా మామిడితోట రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ అన్నారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మామిడితోటలో పూత అధికంగా వచ్చిందని, పూత రాలకుండా 6, 7సార్లు మందులు స్ప్రే చేసినప్పటికీ 80శాతం పూత రాలిపోవడంతో మామిడితోటల రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కౌలు రైతులు, మామిడితోట రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సర్వే చేయించి, ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం అందించాలని కోరారు. భూగర్భ జలాలు ఇంకిపోవడంతో కాల్వలకు నీరు రాక పంట, తోటలకు నీరు లేక కాయలు కూడా చేతికి రావడం లేదన్నారు. జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించి రైతులకు సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి, కౌలు రైతులు రాములు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE : R.R.DIST. AT L.B.NAGAR

O.S. No. 590 of 2023

Between:
Mr. Rathlavath Krishna & Anr. ...Plaintiffs
AND
Mr. Rathlavath Tulcha & Ors. ... Defendants

To,
1.Mr.M.Badhya, S/o. Late Sakria, R/o. Gopalpet Mandal, Wanaparthy District-509206. T.S. ...D-47
2.Mr. M.Kandiria, S/o. Late Sakria, R/o. Gopalpet Mandal, Wanaparthy District-509206, T.S. ...D-48
3. Mr. M. Lachia, Son of Late Lokya, R/o. Gopalpet Mandal, Wanaparthy District-509206, T.S. ...D-49
4. Ms. K.Moti, D/o.Late Lokya, wife of Bikya, R/o. Gopalpet Mandal, Wanaparthy District-509206, T.S. ...D-50
5. Ms. P.Jamni, D/o. Late Lokya, W/o. Ramu, R/o. Gopalpet Mandal, Wanaparthy District-509206, T.S. ...D-51

Whereas the Plaintiff has made the above entitled suit being filed vide O.S. No. 590 of 2023 against the Defendants to this Court, you are hereby directed to appear in this Court in person or by a pleader on the 04th day of April, 2024 at 10.30 a.m., failing which the application will be heard and decided exparte.

By order of the Court

Sd/- AHMED EHTESHAM KAWKAB, MBA,LL.M
Advocate
C/o. BRAINSTROM LEGAL, ADVOCATES
A1, Banjara Saman, # 8-2-701/2/2,
Rd. No. 12, Banjara Hills, Hyderabad-34
Contact No. +91-9949452405

ఉపాధి పనుల పరిశీలన

ఖిల్లాఘణపురం, మార్చి 11: మండలంలోని రోడ్డుమీదితండాలో చేపట్టిన జాతీయ ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీడీవో వెంకటాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఉపాధిహామీ పనులను ఉదయం నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించాలని, కూలీలకు పనుల వద్ద మంచినీటి సౌకర్యం, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఫీల్డ్ అసిస్టెంట్‌లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అలాగే కూలీల సంఖ్యను పెంచాలన్నారు కార్యక్రమంలో టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.

టీచర్‌పై పోక్సో కేసు నమోదు

మల్దకల్, మార్చి 11 : ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదైన ఘటన మల్దకల్ మండలంలోని విఠలాపురం పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా.. చిల్డ్రన్ ప్రొటక్షన్, బాలల సంరక్షణ సంఘం సభ్యులు గత శనివారం విఠలాపురం పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను సంఘ సభ్యులతో మొరపెట్టుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్ తమతో అసభ్యకరంగా ప్రవరిస్తున్నాడని వారి దృష్టికి తెచ్చారు. వెంటనే బాలల సంరక్షణ సమితి సభ్యులు పీఎస్‌లో సదరు టీచర్‌పై వెంకటేశ్‌పై ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ వెల్లడించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తకోట, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. మండల పరిధిలోని అమడబాకుల గ్రామానికి చెందిన మొగులయ్య (36)ఈనెల 7న గురువారం గ్రామ శివారులోని పెట్రోల్ బంక్‌లో బైక్‌లో పెట్రోల్ పోయించి తిరిగి ఇంటికి వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే వనపర్తిలోని దవాఖానకు తరలించి వైద్య పరీక్షలు చేయించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మొగులయ్యకు భార్య సుజాత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. విషయం తెలియడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యారెడ్డి, రంగారెడ్డి, రామస్వామి, బసిరెడ్డి వెంకటయ్య, రామస్వామి, మోహన్‌గౌడ్ మొగులయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

వనపర్తి టౌన్, మార్చి 11: ఈనెల 13 నుంచి 23వ తేదీ వరకు మహారాష్ట్రలోని పూణెలో నిర్వహించనున్న జాతీయ మహిళా హాకీ క్రీడాజట్టుకు వనపర్తి క్రీడాకారిణులు ఎంపికయ్యారని రాష్ట్ర హాకీ అసోసియేషన్ సహాయ కార్యదర్శులు పిడి కుమార్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర జాతీయ జట్టు ఎంపికలో వనపర్తి జిల్లా హాకీ క్రీడాకారిణులు ఈశ్వరమ్మ, అఖిల ఎంపిక కావడం అభినందనీయమన్నారు. వీరికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శుభాకాంక్షలు తెలిపారన్నారు. అదేవిధంగా హాకీ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణులను రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆర్.భీమ్‌సింగ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి కళ్యాణి, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌సింగ్, నిరంజన్ విద్యార్థులను అభినందించారు.

హాకీ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

తిక్కవీరేశ్వరస్వామికి ఎమ్మెల్సీ చల్లా ప్రత్యేక పూజలు

అయిజ, మార్చి 11: పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామిని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి దర్శించుకున్నారు. సోమవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తిక్కవీరేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిక్కవీరేశ్వరస్వామి ఆశీస్సులతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మారెడ్డి, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ అభినందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిక్కవీరేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్సీ చల్లా

తిక్కవీరేశ్వరస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగియడంతో తిక్కవీరేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై ఊరేగింపుగా వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మారెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. భాజాభజంత్రీలు, మేళ తాళాలు, భక్తుల శివనామస్మరణ నడుమ పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మారెడ్డి, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

వనపర్తి టౌన్, మార్చి 11: వనపర్తిలోని మెడికల్ కళాశాల వైద్యులు నరేందర్‌కుమార్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీశ్‌యాదవ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీశ్‌యాదవ్ మాట్లాడుతూ ఇటీవల శ్రీపాదరావు స్మారక అవార్డును ప్రభుత్వం అందజేసిందన, మూడు విభాగాల్లో ప్రావీణ్యం కలిగిన వారికి ముఖ్యమంత్రి చేతులమీదుగా అందించారని తెలిపారు. వైద్య విభాగంలో దక్షిణ భారతదేశ స్థాయిలో 30వేల ఆపరేషన్‌లు చేసి రికార్డు సృష్టించిన డాక్టర్ నరేందర్‌కుమార్‌కు అవార్డు రావడాన్ని హర్షిస్తూ సన్మానించామన్నారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం నాయకులు డప్పు స్వామి, సుమన్, శివకుమార్, శేఖర్, రాములు ఉన్నారు.

ఎర్రవల్లి కార్యదర్శిగా రంగన్న

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 11: ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీకి నూతన కార్యదర్శిగా రంగన్న సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కార్యదర్శి రంగన్నను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎర్రవల్లి కార్యదర్శిగా పనిచేసిన విష్ణువర్ధన్‌రెడ్డి గద్వాల చింతరేవులకు బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో శాంతన్న, బీచుపల్లి పాల్గొన్నారు.

వైభవంగా బహ్మోత్సవాలు

వనపర్తి టౌన్, మార్చి 11: జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొదటి రోజు సోమవారం వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.00 గంటలకు అగ్నిప్రతిష్ఠ, నిత్య హోమం, గరుడ హోమంతో పాటు 11మంది సంతానం కావాల్సిన జంటలు హోమంలో పాల్గొన్నారు. గరుడ ధ్వజారోహణం అనంతరం 20 జంటలు గరుడ ప్రసాదం తీసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్, తిరుమల మహేశ్, ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథచార్యులు, వికాస తరంగిణి నాయకులు ఉన్నారు.

ప్యాడ్లు, పెన్నులు అందజేత

కొత్తకోట, మార్చి 11: మండల పరిధిలోని అప్పరాల, పామాపురం గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం తెలంగాణ ఉద్యమకారుడు టీజే మహేశ్ సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. అప్పరాలలో 24మంది, పామాపురంలో 25మంది విద్యార్థులకు వీటిని అందజేసినట్లు తెలిపారు.

ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు సమర్పించాలి

ఆత్మకూరు, మార్చి 11: ఎస్‌బీఐ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు వెంటనే సమర్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌బీఐ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.రాజు, కార్యదర్శివర్గ సభ్యులు జీ.ఎస్. గోపి మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలు తెలపాలంటూ ఎన్నికల కమిషన్ కోరినా బ్యాంకులు తెలపకపోవడం విచారకరమన్నారు. పారదర్శకతకు మారుపేరుగా నిలిచే బ్యాంకులే ఇలా కాలయాపన చేస్తే, బ్యాంకులు విశ్వసనీయతను కోల్పోతాయన్నారు. వివరాలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించినా బ్యాంకు గడువు కోరడం సరికాదన్నారు. కేంద్ర సర్కారు కనుసన్నల్లోనే బ్యాంకులు కొనసాగుతున్నాయనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కోర్టు ఆదేశాలను పాటిస్తూ బాండ్ల వివరాలు సమర్పించాలని, లేనిపక్షంలో పార్టీపరంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేశ్, విజయ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి

గద్వాలటౌన్, మార్చి 11: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో ఎస్‌బీఐ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్ల విధానం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న డిజిటల్ ఇండియా అంటే ఇదేనేమో అంటూ ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వమే ఎస్‌బీఐపై ఒత్తిడి తెస్తూ పేర్లు బహిర్గతం కాకుండా కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నరసింహ, బాలకృష్ణ, రఘు, ఆంజనేయులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపరి రక్షణకేక వాతు

వనపర్తి టౌన్, మార్చి 11: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో శాంతిభద్రతలు పాటిస్తూ ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసాన్ని కలిగించేందుకు జిల్లా పోలీసు, సాయుధ బలగాలచే కవాతు నిర్వహిస్తున్నామని డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఉదయం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి కవాతు ప్రారంభమై వివేకానంద చౌరస్తా, ఇందిరాగాంధీ, గాంధీచౌక్, గాంధీ నగర్, మారెమ్మకుంట, అంబేద్కర్‌చౌక్, రాజీవ్‌చౌక్, బస్సు డిపో మీదుగా టౌన్‌హాల్ వరకు కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలతో విధులు నిర్వహిస్తాయన్నారు. కార్యక్రమంలో వనపర్తి ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, సాయుధ బలగాల కమాండెడ్ శ్రీరాం, వనపర్తి సీఐ నాగభూషణం, పట్టణ ఎస్సై జయన్న, రామరాజు, వినోద్, కేంద్ర సాయుధ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వనపర్తి పట్టణంలో కవాతుని ర్వహిస్తున్న సాయుధబ లగాలు

నిర్భయంగా ఓటు వేయాలి

ఆత్మకూరు, మార్చి 11: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేల ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఎస్సై నరేందర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఇండో టిబెటన్ బార్డర్ ప్రత్యేక బలగాలతో పట్టణ పురవీధుల గుండా కవాతు నిర్వహించారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

388 మంది విద్యార్థుల గైర్హాజరు

వనపర్తి టౌన్, మార్చి 11: జిల్లావ్యాప్తంగా ఇంటర్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన పరీక్షలో మొత్తం 7,445 మంది విద్యార్థులకుగాను 7,057 మంది హాజరయ్యారు. 388 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 6,212 మందికిగాను, 5,914 మంది హాజరు కాగా, 298 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,233 మందికిగాను, 1,143 మంది హాజరు కాగా 90మంది గైర్హాజరైనట్లు డీఐఈవో మద్దిలేటి తెలిపారు.

'రైతుబంధు డబ్బులు చెల్లించాలి'

పాన్‌గల్, మార్చి 11: రైతుబంధు డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు వేణుగోపాల్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు డబ్బులు చెల్లిస్తామని ప్రకటించి, ప్రస్తుతం కాలయాపన చేయడం తగదన్నారు. రైతులకు సాగు నీరు అందించాలని, లేదంటే పంటలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

పాన్‌గల్, మార్చి 11: మండల కేంద్రంతోపాటు కేతేపల్లి, బుసిరెడ్డిపల్లి, రేమద్దుల, అన్నారం తదితర గ్రామాల్లో సోమవారం కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ కుష్టువ్యాధి లక్షణాలైన ఎరుపు, రాగి మచ్చలను గుర్తించారు. ఈవ్యాధి బహుళ ఔషధ చికిత్సకు ఆరు నెలల నుంచి 12నెలలు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో చోరీకి యత్నం

గద్వాల అర్బన్, మార్చి 11: జిల్లా కోర్టులో చోరీ చేసేందుకు ఓ దుండగుడు ప్రయత్నం చేసి విఫలమైన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి జిల్లా కోర్టులోని క్వార్టర్స్‌లోకి గుర్తు తెలియని దుండగుడు ప్రవేశించగా, వివిధ కేసులకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే ఉండటంతో చిందరవందరగా